# యేసును తెలిసికొనుట

## (Getting to Know Jesus)

క్రైస్తవులైన మనం మన దేవునితో హెచ్చైన రీతిలో అధికమైన సంబంధాన్ని ఆనందిస్తాము. దైవత్వంతో ఉన్న సంబంధము అనేది మానవులకు బాగా వ్యక్తిగతంగా తెలియబడిన విషయము. ప్రజలు దేవుడ్ని తమ తండ్రిగా ఆనందించే మతాలు ఏవీ లేవు. యేసుక్రీస్తు పరిచర్య జరగడానికి ముందు గోచరము కాని గుణములు క్రింద ఉన్నాయి:

1. దేవుని కుమారులుగా మనం తిరిగి జన్మించుటకు యేసు మనకు అధికారమిచ్చెను. యోహాను 1:12,13; 1 యోహాను 3:2
2. ఇప్పుడు కాలముతో కూడా క్రైస్తవులు దేవుని యొక్క మహిమ గల కుటుంబమై యున్నారు. హెబ్రీ. 2:11-13
3. భూమి మీద మనం దేవుని ఆలయమైయున్నాము. 1 కొరింథీ. 3:16,17
4. లోక రాజ్యము నుండి విమోచించబడిన క్రైస్తవులతో కట్టబడుచున్న ఆయన ఆలయంలో దేవుడు నివసిస్తున్నాడు. తీతు 2:11-14
5. దేవుడు మరియు క్రీస్తు పరిశుద్ధాత్మ మూలంగా సంఘములోని నమ్మకస్థులైన సభ్యులలో నివసించడం జరుగుతుంది. ఎఫెసీ. 2:19-22; 1 పేతురు 2:4,5; 1 యోహాను 3:24
6. "క్రీస్తుయేసు నందు మనలను ఆయనతో కూడ లేపి, పరలోకమందు ఆయనతో కూడ కూర్చుండ బె"ట్టుటకై మన అధిపతి మరియు రక్షకుడునైన యేసు పరిచర్య కారణమయ్యింది. మనలను ఆ విధంగా చేసేలా యేసు పరిచర్య సాధ్య పరిచింది. ఎఫెసీ. 2:4-7
7. మనము "జ్యేష్ఠుల సంఘము"లో సభ్యులమైయున్నాము. హెబ్రీ. 12:22-24
8. "మీరు... ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు." 1 పేతురు 2:9
9. మనలో "క్రీస్తు స్వరూపము" ఏర్పడువరకు దైవత్వములోని ముగ్గురు వ్యక్తులు క్రైస్తవులకు సేవ చేయడం జరుగుతుంది. గలతీ. 4:19
10. పరిశుద్ధాత్మ క్రైస్తవులను నడిపిస్తూ మన ఆత్మతో సాక్ష్యమివ్వడం జరుగుతుంది. గనుక మనం దేవుని కుమారులమనే గుర్తింపును అంతర్గతం చేసుకుంటాము. రోమా 8:9,16
11. క్రైస్తవులు "దేవుని ఇశ్రాయేలు." గలతీ. 6:16. మనము అబ్రాహాము సంతానము. గలతీ. 3:26-29
12. మనము దేవుని రాజ్యములోని నిత్య జీవమునకు వారసులము. మత్తయి 19:29; 25:34; ప్రకటన 21:7

నీతిమంతులుగా తీర్చబడుట అనే సిద్ధాంతాన్ని బట్టి క్రైస్తవులు ఆనందించే మరి కొన్ని సన్నిహిత సమాధానకరమైన సంబంధాలు ఉన్నాయి; "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు." ఎఫెసీ. 2:8; రోమా 5:1. ఉదాహరణకు, మనం ప్రార్థనలో మన తండ్రియైన దేవునితో మాట్లాడాలని ఆశించినప్పుడు యేసు తనను తాను మన ఉత్తరవాదిగాను అలాగే ప్రాయశ్చిత్తార్థబలిగాను కనుపరచు కుంటాడు (1 యోహాను 2:1; రోమా 3:25; హెబ్రీ. 2:18). మన తండ్రికి మనం చేసే ప్రార్థనలలో మనము సంభాషణ సమస్యను ఎదుర్కొన్న సందర్భంలో పరిశుద్ధాత్మ మనకు అందు బాటులో ఉంటాడు (రోమా 8:26,27). సువార్తలలో ప్రజలను మరియు పరిస్థితులను యేసు ఎదుర్కొన్న కొన్ని సందర్భాలను అధ్యయనం చేయుట వలన "యేసును తెలిసికొనుట" అనే అంశాన్ని గూర్చి ఈ పాఠం ఉన్నది.

### పాఠము

దైవత్వములోని ముగ్గురు వ్యక్తులతో సన్నిహితులైన క్రైస్తవులు అనుదినము ఎంత అద్భుతంగా జీవిస్తారో మనకు జ్ఞాపకం చేయడానికి పైన ఉన్నదంతయు చెప్పబడింది (2 కొరింథీ. 13:14; 1 పేతురు 1:2). సన్నిహిత సంబంధము అనేది మన జీవితాలకు ఇప్పుడు ప్రాముఖ్యము మరియు అది తీర్పుదినమున కూడా ప్రాముఖ్యమైనదిగా ఉంటుంది. దేవుడ్ని మరియు యేసుక్రీస్తును తెలుసుకోవడమే "నిత్య జీవము" అని యేసుక్రీస్తు చెప్పెను. యోహాను 17:3. యేసు యొక్క తీర్పుదిన ప్రకటనలో, ఆయన ఇలా చెప్పాడు: "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండి..." మత్తయి 7:23. కాబట్టి, నిబద్ధత గల ప్రతి క్రైస్తవుని గురి ఏమిటంటే తండ్రిని మరియు కుమారుడ్ని తెలుసుకోవడమే. ఇది దేవుని రాజ్యములో ఉండే జీవితము. మన తండ్రి, ఆయన కుమారుడు మరియు పరిశుద్ధాత్మ ఎలా ఆలోచిస్తారో, భావిస్తారో మరియు ప్రవర్తిస్తారో మనకు గనుక తెలియకపోతే, మనం నిత్య జీవమును స్వతంత్రించుకోనలేము. యేసు మనల్ని తెలుసుకోవాలని ఆశిస్తున్నాడు మరియు క్రైస్తవులు ఆయనను తెలుసుకోవాలి అప్పుడు ఆయన మనల్ని పరలోకములోనికి ఆహ్వానిస్తాడు. ఆయన మనల్ని ప్రేమిస్తు న్నాడు మరియు ఆయన దానిని మరల మరల ఋజువుపరచుకున్నాడు (యోహాను 10:14). భూమిమీద యేసు జీవించిన కాలములో ప్రజలతో ఆయన మెలిగిన విధానాన్ని చూడటం ద్వారా మనం ఆయనను గూర్చి తెలిసికొనగలము. ఆయన ప్రజలతో ఎలా మెలిగాడో మనం కూడా అదే విధానంలో ఉంటే ఆయన మనల్ని తెలిసికొంటాడు.

ప్రజలు వారు మాట్లాడి ప్రవర్తించే దానిని బట్టి అంటే వారి ప్రవర్తనను పరిశీలించ డాన్ని బట్టి మనం ప్రజల గుణాన్ని మరియు వ్యక్తిత్వాన్ని దృఢపరుస్తాం (యాకోబు 2:12). ఇంతకు ముందెన్నడూ ఎవరూ చూడని రీతిగా తండ్రియైన దేవుడ్ని మానవులు చూసేలా యేసు చేసాడు (నిర్గమ. 33:18-23). నీతిని జరిగించుటను బట్టి ఆయన క్రైస్తవులకు పరలోకమందున్న తండ్రిని చూపించాడు (యెహాను 14:8,9; హెబ్రీ. 1:3). యేసు నీతిని జరిగించాడు గనుక మన తండ్రి మరియు యేసు పరిశుద్ధ వ్యక్తులు అని మనకు తెలుసు (రోమా 1:17). మనం నీతిని జరిగిస్తాము గనుక మనము యేసు యొక్క మనస్సును కలిగియున్నామని ఆయన తెలిసికొంటాడు (1 కొరింథీ. 2:16; 1 యోహాను 2:29; 3:7-10). యేసు జరిగించిన స్థాయిలో మనం ప్రవర్తించము; అయినా సరే, మన ఉద్దేశం ఏమిటంటే మనం ఇది జరిగించాల్సి ఉంది. యేసు చేత ఎరుగబడిన క్రైస్తవులందరూ దేవుని నీతిని జరిగించాల్సిఉంది.

వివిధ రకాల ప్రజలను మరియు సంగతులను యేసు ఎదుర్కొనియుండగా ఆ సమయంలో ఆయనెలా ప్రవర్తించాడో పరిగణించుట చేత "యేసును తెలిసికొనుట" కొరకైన ఈ పాఠం యొక్క నిర్మాణం అనేది నిర్వహించబడుతుంది. ఈ సందర్భములో ఆయనెలా ప్రవర్తించెనో గమనించటం చేత ఆయన గుణాన్ని గూర్చి మరియు వ్యక్తిత్వాన్ని గూర్చి కొంత ముగింపు మాటలు మనం చెప్పడానికి ప్రయత్నం చేస్తాము. సువార్త గ్రంథకర్త తన క్రియలను మరియు మాటలను బయలుపరుస్తాడు. మనం ఆయన ప్రవర్తనను బట్టి ఆయన స్వభావాన్ని దృఢపరచటానికి ప్రయత్నం చేద్దాం. "మనకు తెలుసు" అని చెప్పే ప్రజల గుణ గణాలను మరియు వ్యక్తిత్వాలను మనం దృఢపరచు విధానము ఇదే.

యేసు తాను పన్నెండు సంవత్సరాల వయస్సు కలిగినప్పుడు తన తలిదండ్రుల పట్ల ఎలా ప్రతిస్పందించెనో మనం మొదట ఎదుర్కొన్న సందర్భం తెలియపరుస్తుంది. పస్కా పండుగను ఆచరించటానికి ఆయన తన తలిదండ్రులతో పాటు యెరూషలే ముకు వెళ్లాడు ఎందుకంటే ఆ సమయంలో వారు ధర్మశాస్త్రము క్రింద నివసించు చున్నారు. దయచేసి లూకా 2:41-52 చదవండి. అయినప్పటికినీ, దేవుని కుమారుడు తన భూ సంబంధమైన తలిదండ్రులను గౌరవించాలని మనం ఆశిస్తాము, ఆయన కూడా అలాగే గౌరవించాడు. ఈ సందర్భములో, యేసు తాను దేవుని కుమారుడని తనకు తెలుసు అని మనకర్థమయ్యింది. దేవుని కుమారుడు పద్దెనిమిది సంవత్సరాల పాటు నజరేతులో తన భూ సంబంధమైన కుటుంబము పట్ల విధేయుడై ఆ పట్టణానికి ఆయన తిరిగి వెళ్లడం, ఒక్కసారి ఊహించండి. ఇది ఆయన యాజకత్వపు తర్ఫీదులో భాగమైయుండెను (హెబ్రీ. 4:15). ఆయన తన జీవిత కౌమార దశలో తన తలి దండ్రులకు విధేయుడై జీవించెను. అనేక మంది తల్లిదండ్రులు ఆశ్చర్యపోతారు!

యేసు యొక్క వివాహము కాని యౌవన ప్రాయపు జీవితం పాపము లేనిదై యుండెను (2 కొరింథీ. 5:21). ఆయన ఏకాంతముగా జీవించలేదు; అయినప్పటికి, ఆయన స్థానిక కథానాయకుడు కాదు (లూకా 2:52; 4:22). దేవుని చిత్తమును జరిగించుటను గూర్చి మరియు ప్రజలకు సేవ చేయడమును గూర్చి ఆయన చాలా నిబద్ధతగలవాడైయుండెను (లూకా 4:18, 19; యోహాను 6:38). యేసు మంచి భౌతిక ఆరోగ్యకర అలవాట్లను నిర్వర్తించాడనేది సుస్పష్టం. ఆయన నలభై రోజుల పాటు ఉపవాసము చేయగలిగినాడు, సాతానుకు వ్యతిరేకంగా నిలబడి ఇశ్రాయేలు అంతటా కాలినడకన కఠోరమైన సువార్తీకరణ దండయాత్రను ఆయన జరిగించాడు (లూకా 4:2). ఈ వాస్తవాలు మనకు యేసు గుణాన్ని గూర్చిన సమాచారాన్ని ఇస్తాయి. ఇప్పుడు మనము ఆయన వ్యక్తిత్వము యొక్క వివరణను గ్రహిద్దాము.

ప్రజల స్వభావము యేసుకు తెలుసని మనం గ్రహించాము (యోహాను 2:25). ప్రజల మనస్సులను వారు కలిగియుండాలని ఆయన కోరుతున్న ఆత్మీయ స్థాయితో కూడిన సంభాషణకు తీసుకు వెళ్లడంలో ఆయన ఆనందించినట్లు కనబడుతుంది. ఆయన దీనిని నీకొదేముతో జరిగించాడు. యేసును దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకునిగా అంగీకరించినట్లు చెప్పడానికి నీకొదేము ఆయన యొద్దకు ఒక రాత్రి వచ్చెను. అయితే యేసు ఆ సంభాషణను వృద్ధుడైన మానవుడు తిరిగి జన్మించే దృక్పథానికి తీసుకుని వెళ్లాడు (యోహాను 3:1-12). బావి దగ్గర స్త్రీ ఇచ్చిన నీళ్లు త్రాగే సందర్భాన్ని ఆయన తాను మెస్సీయ అనే గుర్తింపుకు తీసుకుని వెళ్లాడు (యోహాను 4:7-26).

ప్రజలు భయపడే స్థితిగతులను యేసు అర్థం చేసుకుని జాలి చూపేవాడై యుండెను (లూకా 5:10). దీర్ఘకాల రోగముతో బాధపడే ప్రజల కొరకు ఆయన కనిక రాన్ని కలిగియుండెను (లూకా 5:12, 13). అయితే ఇక్కడ ఈ పాఠంలో ముఖ్యమైన సంగతి ఉంది; మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు భూమి మీద ఉన్న సమయంలోవలెనె ఇప్పుడు కూడా అలాగే ఉన్నాడా? మన రాజును మరియు ప్రధాన యాజకుడు భూమి మీద ఉన్న సమయంలో తాను ప్రదర్శించిన అదే వ్యక్తిత్వాన్ని కలిగియున్నాడా? ఇది గనుక మన విశ్వాసమైతే, పైన చెప్పబడిన మాటల్లో ఉన్న "ఉండెను" అనే మాటను "ఉన్నది" గా మార్చగలము. కాబట్టి, శతాధిపతిలో యేసు చూచిన "గొప్ప విశ్వాసము"ను గూర్చి ఆయనెంత ఆసక్తి గలవాడో మనం నేర్చు కున్నప్పుడు, ఒక వ్యక్తి అతని లేదా ఆమె పాపమును గూర్చి మారుమనస్సు పొందేలా వారి విశ్వాసము వారిని కదిలిస్తున్న ప్రతీసారి దూతలతో కలిసి ఆయన ఆనందిస్తాడని మనము విశ్వసిస్తాము (లూకా 7:9; 15:7,10).

*వెంటనే ఆయన నాయీనను ఒక ఊరికి వెళ్లుచుండగా, ఆయన శిష్యులును బహు జన సమూహమును ఆయనతో కూడ వెళ్లుచుండిరి. ఆయన ఆ ఊరి గవిని యొద్దకు వచ్చినప్పుడు,*

*చనిపోయిన యొకడు వెలుపలికి మోసికొనిపోబడుచుండెను; అతని తల్లికి అతడొక్కడే కుమారుడు, ఆమె విధవరాలు; ఆ ఊరి జనులు అనేకులు ఆమెతో కూడ ఉండిరి. ప్రభువు ఆమెను చూచి ఆమెయందు కనికరపడి -ఏడువవద్దని ఆమెతో చెప్పి, దగ్గరకు వచ్చి పాడెను ముట్టగా మోయుచున్న వారు నిలిచిరి. లూకా 7:11-13*

"యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు." (హెబ్రీ.13:8). మనం ప్రేమించిన వారిని కోల్పోవుటను గూర్చి ఇతరులు ఓదార్చినప్పుడు ప్రజలు ఆదరించ బడతారు. లోతైన దుఃఖాలు మన జీవితాలలోనికి ప్రవేశించినప్పుడు వాటిని యేసు తెలిసికొనిపంచుకుంటాడని క్రైస్తవులైన మనం విశ్వాసముంచగలము. మనము ఉపోద్ఘాతములోని పన్నెండు సంగతులలో ఉన్న లేఖనాలను తిరిగి చదవవచ్చు. మరల ఇలా చెప్పబడును గాక, "క్రైస్తవులైన మనము మన దేవునితో హెచ్చైన రీతిలో అధికమైన సంబంధాన్ని ఆనందిస్తాము. దైవత్వంతో ఉన్న సంబంధము అనేది మానవులకు బాగా వ్యక్తిగతంగా తెలియబడిన విషయం." ఇశ్రాయేలుకు సువార్తీకరణ చేసిన ఆ యేసుతో అన్యోన్యత గల సంబంధము కావాలంటే దానికి విశ్వాసము అవసరమవుతుంది. ఈ విధమైన విశ్వాస బలమును మనము చూపే ప్రతి సారి యేసు ఆనందిస్తాడనేది మన విశ్వాసము. నమ్మకస్థులైన క్రైస్తవులతో నిరంతరము సహవాసమును కొనసాగించుచున్న "పరిశుద్ధాత్మ" సన్నిధిని అశ్రద్ధ చేయడం వలన ఆయనను దుఃఖపరచ కోరుకోవడం లేదు (ఎఫెసీ. 4:30).

యేసు వ్యక్తిత్వము కోపాన్ని కూడా కలిగియుండెను (మార్కు 3:5). ఈ లేఖన భాగంలో కోపము అనే పదము "ఓర్గే" (orge) అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. తీర్పు దినమున ఉండే దేవుని కోపమును వివరించే రెండు పదాలు వాడబడిన రోమా 2:8లో "తుమాస్" అనే గ్రీకు పదము రౌద్రముగా తర్జుమా చేయ బడింది, అయితే పైన వాడబడిన పదము మాత్రం నిలిచియుండు అవకాశము గల ఒక బలమైన భావము, యేసు యొక్క సువార్త బృందము మీద ఆయన ఉంచిన అద్భుతమైన శక్తిలో వారు విశ్వాసముంచటంలో విఫలమైనప్పుడు ఆయన తన బృందము పట్ల కోపాన్ని చూపించాడు (లూకా 9:41). "ఆయన బాప్తిస్మమును" అంగీకరించటానికి తమ గొప్ప ధైర్యమును ప్రకటించినవారికి ఆయన సూటియైన ప్రత్యత్తరములు ఇచ్చాడు. లూకా 9:57-62; 22:33,34; మార్కు 10:35-38.

పాపముతో చెరుపబడిన జీవితాలు గల వారి పట్ల చాలా ప్రేమ పూర్వకమైన మృదుత్వంతో ఆయన వ్యక్తిత్వము కూర్చబడియుండెను (7:48-50). అయినప్పటికినీ, "నలిగిన వారి" పట్ల మరింత శ్రద్ధను కనుపరిచే వ్యక్తిత్వాన్ని ఆయన పరిచర్య ప్రకటన కోరుతుంది (లూకా 4:18,19). పాపము పట్ల మరియు నిత్య నరకము అనే సిద్ధాంతము పట్ల ఆయన "మృదువు"గా వ్యవహరించాడని దీని అర్థం కాదు (లూకా 18:24; మార్కు 9:42-49). నరకానికి వెళ్లే వారిని గూర్చి యేసు ఇంకా లోతైన దుఃఖాన్ని కలిగియుండెను ఎందుకంటే వారు మారుమనస్సు పొందరు (లూకా 13:34,35; 23:28-31). ఎవరైనా ఇలా అడగవచ్చు, "యేసు సంతోషంగా ఉండెనా?" అవును, ఆయన సంతోషముగా ఉండెను ఎందుకంటే ఆయన మనకు బోధించిన ఉద్రేక వైఖరులను ఆయన కలిగియున్నాడు (మత్తయి 5:3-12). ఆయన తన శ్రమలో కూడా సంతోషముగా ఉండటం జరిగింది. శ్రమలో ఆనందించే ఈ సాధకమును క్రైస్తవులు తప్పక అనుభవించాలి (హెబ్రీ. 12:5-13). సాతానుకు వ్యతిరేకముగా తాను చేసిన విజయవంతమైన దండయాత్రలను బట్టి యేసు సంతోషముగా ఉండెను (లూకా 10:18-21).

యేసుక్రీస్తు యొక్క గుణము మరియు వ్యక్తిత్వాన్ని గూర్చి ఇంకా అనేక ఇతర గుణలక్షణాలు చూపబడగలవు. మనమింకను పాపులమైయుండగానే ఆయన మనకు చూపించిన తన గొప్ప ప్రేమను బట్టి మనం ఆశ్యర్యపడతాము (రోమా 5:6). అయితే ఈ పాఠం యొక్క ముఖ్య విషయం ఏమిటంటే, మనకు యేసు తెలుసా? ఆయన మనకు ప్రభువుగా ఒక వాస్తవ వ్యక్తిగా ఉన్నాడా?. నేను బాధనొందుతున్నప్పుడు నిజంగా ఆయన నన్ను గూర్చి పట్టించుకుంటున్నాడా? ఆయన మరియ మార్తలకు చేసినట్లుగా మనకు ప్రశస్తమైన వారిని ఎవరైనా మనం పోగొట్టుకున్నందు వలన బాధపడినప్పుడు ఆయన ఇంకా క్రైస్తవులమైన మనతో ఏడుస్తాడా? యోహాను 11:35. ఆయన మనతో ఏడుస్తాడు మరియు క్రైస్తవ్యంలో విశిష్టత ఇదే. రోజులో ప్రతి ఘడియ పరిశుద్ధాత్మ మనతో ఉంటాడు ఎందుకంటే మనము మన తండ్రితోను మరియు యేసుక్రీస్తుతోను ఒక ప్రాథమిక సంబంధాన్ని కలిగియున్నాము (లూకా 11:13).

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. దైవత్వములో క్రైస్తవులకున్న సంబంధమును గూర్చిన ఉపోద్ఘాతమందు పేర్కొనబడిన పన్నెండు సంగతులను అధ్యయనం చేసిన తరువాత, దయచేసి క్రింది ప్రశ్నలకు జవాబునిచ్చి అభ్యాసము చేయండి.
   - ఎ. ఒక క్రైస్తవుని కోణములో నుండి ఈ సంబంధము యొక్క ఉద్దేశము ఏమిటి?
   - బి. ఒక క్రైస్తవుని పూర్తి గుర్తింపును స్థాపించే పన్నెండు సంగతులలోని విషయము లను పేర్కొనండి.
   - సి. దేవుడు క్రైస్తవులలో ఎలా నివసిస్తాడు?
   - డి. నమ్మకస్థులైన క్రైస్తవులు ఏమి స్వతంత్రించుకోవాలని ఆశిస్తారు?
2. దైవత్వము మరియు క్రైస్తవుల మధ్య ఉన్న సంబంధమును గూర్చి విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడే సిద్ధాంతము ఎలా వివరిస్తుంది?

3. ఒక క్రైస్తవుని తీర్పు దినము అనేది దైవత్వముతో ఇప్పుడు మనకున్న సంబంధము నకు ఎలా సంబంధించినదైయుంటుంది?
4. ప్రజలు వారెదుర్కొనే వారి వ్యక్తిత్వమును ఎలా నిశ్చయపరుచుకుంటారు?
5. యేసు, దేవుడ్ని లోకమునకు చూపించుటకై ఎలా యత్నించెను?
6. ఒక బైబిలు విద్యార్థి యేసు వ్యక్తిత్వము మరియు శీలమును గూర్చి కొన్ని గుణలక్షణాలను ఎలా తెలుసుకోవడం జరుగుతుంది?
7. మనము యేసును తెలుసుకునేలా సహాయము చేయునట్లు మొదట నమోదు చేయబడినది ఏమైయుండెను?
8. నజరేతులో యేసు తాను కౌమార దశలో ఉండినప్పుడు ఆయన గుణమును గూర్చి మనకు తెలిసిన రెండు సంగతులను పేర్కొనండి.
9. యేసు తాను ఎదుర్కొన్న ప్రజలపై ఎలాంటి అవకాశము కలిగియున్నాడు?
10. యేసు భూమి మీద నుండినప్పుడు మరియు ఆ తరువాత ఆయన రాజుగాను ప్రధాన యాజకునిగాను మారినప్పుడు ఆయన గుణము మరియు వ్యక్తిత్వము మారిందా? ఒక క్రైస్తవుని జవాబు గనుక “అవును” అయితే మన దైనందిన జీవితములలో దాని అర్థము ఏమిటి?
11. ఒక వేళ పైన అడుగబడిన ప్రశ్నకు మన జవాబు “కాదు” అయితే, ఆయనతో మనకున్న ప్రస్తుత సంబంధమును గూర్చిన మన ఊహ ఏమిటి?
12. ఎవరైనా ఒకరు తాము ప్రేమించే వ్యక్తిని పోగొట్టుకున్న సందర్భాన్ని యేసు ఎదుర్కొన్నప్పుడు ఆయన వ్యక్తిత్వమును గూర్చి మనము ఏమి నేర్చుకున్నాము? చనిపోయిన వ్యక్తికి మరణము అనేది ఒక భయంకరమైనదని ఆయన తలంచినట్లు ఇది సూచిస్తుందా? ప్రేమించే వారిని పోగొట్టుకున్న దానిని గూర్చి ఇది ఏమి సూచిస్తుంది?
13. మానవుల వివిధ పరిస్థితులలో యేసు తాను కనికరముతో ప్రతిస్పందించిన కొన్నింటిని పేర్కొనండి.
14. క్రైస్తవ్యమును గూర్చి విశిష్టమైనది ఏమిటి?